
# VISAKHAPATNAM APARTMENT RESIDENTS' WELFARE ASSOCIATION (VARWA)

# GREATER VISAKHA RESIDENT COLONY ASSOCIATIONS' FEDERATION (NIVAS)



## "పట్టణీకరణ - విశాఖ నగరాభివృద్ధి" పై

## జాతీయ సెమినార్

"పట్టణీకరణ-విశాఖ నగరాభివృద్ధి" అనే అంశంపై జాతీయ సెమినార్ ను డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జూన్11వ తేదీన వార్వా-నివాస్‌గా




సెమినార్ కు విశిష్ట అతిథిగా విచ్చేసిన జీవీఎంసీ కమీషనర్ శ్రీ జి లక్ష్మీశ సెమినార్ జరుగుతున్న తీరును అభినందించారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా ఉండాలని, అదే సమయంలో భవిష్యత్తు లో నిలకడగా స్థిరాభివృద్ధి సాధించడం కూడా అవసరం అని, అటువంటి ఉన్నత లక్ష్యాలు సాధించడం కోసం ఈ సెమినార్ ఉపయోగ పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడచిన 30 ఏళ్లలో నగరాభివృద్ధికి జీవీఎంసీ ఎన్నో రకాలైన పథకాలను చేపట్టిందని, నగరాన్ని కాలుష్య రహిత నగరంగా మార్చు చెయ్యడం కోసం నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించామని అన్నారు. వచ్చే ఏడాది కల్లా ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తామని, దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కోసం దేశంలో 20 నగరాలను ఎంపిక చేశారని, వాటిలో మన విశాఖ కూడా ఉందని అన్నారు. నగరంలో స్థిరమైన అభివృద్ధి కోసం జరుగుతున్న కృషిని గుర్తించి మన విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీగా ఎంపిక చేశారని అన్నారు. గౌ. మేయర్ గారికి, కమీషనర్ గారికి సభికులందరు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ప్రధాన నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కలకత్తా, హైదరాబాద్ వంటి నగరాల్లో జరుగుతున్న అభివృద్ధి, తద్వారా సంభవిస్తున్న అనుకూల ప్రతికూల అంశాలను విశ్లేషించి, వీటిలో ఏ ఏ అంశాలు ప్రజలకు తోడ్పడతాయో అటువంటి అంశాలతో నగర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించాలని వక్తలు ఉద్ఘాటించారు.



సవాళ్ళను ఎదుర్కొనేలా దేశంలోని ప్రధాన నగరాలు ప్రణాళికాబద్ధంగా నిర్మించ లేదని, అందుకే ముంబై, చెన్నై వంటి నగరాల్లో వరదలు భీభత్సం సృష్టిస్తున్నాయని, వాటిని ఎదుర్కొనే పరిస్థితిలో ఆయా నగరాభివృద్ధి సంస్థలు లేవని, ప్రజలు అనేక కడగండ్ల పాలవుతున్నారని అన్నారు. విశాఖ నగరానికి అపారమైన తీరప్రాంత వనరులున్నాయని, అన్ని కులాలు, తరగతుల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా వీటిని అభివృద్ధి చెయ్యాలని, లేదంటే రియల్ ఎస్టేట్ మాత్రమే అభివృద్ధి జరిగి ఉపాధి దెబ్బ తింటుందని హెచ్చరించారు. పట్టణాభివృద్ధికి సవాలుగా నిలిచే అంశాలపై వార్వా నివాస్ పోరాడాలని అన్నారు.



న్యూఢిల్లీ నుండి వచ్చిన మరో ముఖ్యవక్త శ్రీ R. అరుణ్ కుమార్. అయన అర్బన్ అఫైర్స్ పై పని చేస్తున్న ఢిల్లీ గ్రూప్ సభ్యులు. అయన మాట్లాడుతూ ఇక్కడ అమలవుతున్న సంస్కరణలు నగర ప్రజల అభివృద్ధికిగాక కార్పొరేట్ల లబ్ది కోసం ఉపయోగ పడుతున్నాయని అన్నారు. 1991 తరువాత అమలు చేస్తున్న సరళీకరణ విధానాల్లో భాగంగానే నగరాల్లో సంస్కరణలు అమలు అవుతున్నాయి. ఇవి ప్రజలను ప్రగతిలో భాగస్వాములను చెయ్యడం లేదు సరికదా, ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయని విమర్శించారు.



శ్రీ బి గంగారావు, వాయిస్ ఆఫ్ గాజువాక అధ్యక్షులు శ్రీ TV నాగేశ్వర రావు సెమినార్ లో ప్రసంగించారు. సెమినార్ ప్రారంభానికి ముందుగా ఎంతో కాలం వార్వా కి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి, ఎన్నో సమస్యలపై పోరాడి, వార్వా నిర్మాణానికి కృషి చేసి ఇటీవల మరణించిన శ్రీ AV రమణ రావు చిత్రపటానికి వార్వా గౌరవాధ్యక్షులు Ch.L.N.శాస్త్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆసక్తికరంగా జరిగిన ఈ సెమినార్‌కి BBగణేష్, Ch.L.N.శాస్త్రి, పిట్టా నారాయణ మూర్తి అధ్యక్ష వర్గం గా వ్యవహరించారు. శ్రీN.ప్రకాష్ రావు వందన సమర్పణతో సెమినార్ ముగిసింది.

సెమినార్ విజయవంతం కావడానికి ఎందరో సహకరించారు. సెమినార్ ద్వారా అనేక విషయాలను సవివరంగా తెలియజేసిన వక్తలు, ప్రధానంగా మన ఆహ్వానాన్ని మన్నించి ఎంతో దూరం నుండి వచ్చిన వక్తలు, సెమినార్‌కి ప్రత్యక్షంగా, పరోక్షంగా పేపర్స్ సమర్పించిన వారు, సెమినార్‌కి విచ్చేసిన ఆహుతులు, సెమినార్ కోసం ఆడిటోరియం మంజూరు చేసిన అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం యాజమాన్యానికి, సెమినార్ ఏర్పాట్లలో సహకరించిన ప్రతి ఒక్కరికి వార్వా నివాస్ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాము. సెమినార్ నిర్వహణ కు ఆర్థికంగా సహాయ పడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.

## వార్వా - నివాస్ మహాసభ

వార్వా నివాస్ సంఘాల మహాసభ అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రం లో జూన్ 11 వ తేదీన విజయవంతంగా జరిగింది. నగర నలుమూలల నుండి అపార్టుమెంట్లు, కాలనీల సంఘాల వారు పాల్గొన్నారు. గత రెండేళ్లలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికను వార్వా ప్రధాన కార్యదర్శి BB గణేష్ ప్రవేశ పెట్టారు. ఈ నివేదికపై అక్కయ్యపాలెం జోన్ నుండి K.V. రమణ మూర్తి, గాజువాక నుండి కిరీటం, మద్దిలపాలెం నుండి K.సత్యవతి, కంచరపాలెం నుండి G.నాయుడు బాబు, పెందుర్తి నుండి D.ప్రభాకర్ రావు, గోపాలపట్నం నుండి A.గోవింద రావు,

- ★ పన్ను భారాలకు, యూజర్ ఛార్జీలకు వ్యతిరేకంగా పోరాటాన్ని అన్ని జోన్లలోనూ, వార్డుల్లోను విస్తృతపర్చాలని నిర్ణయించారు.
- ★ పన్నుల మార్పు, పెంపుదల మరియు యూజర్ చార్జీలను న్యాయస్థానం లో సవాలు చెయ్యాలని నిర్ణయించారు.
- ★ నగరంలో రైతు బజార్ ల వద్ద, ఇతర ప్రాంతాల వద్ద పార్కింగ్ ఫీజు పెట్టాలనే ప్రతిపాదన విరమించు కోవాలని జీవీఎంసీ ని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.
- ★ చెత్త సేకరణ చార్జీలు చెల్లించలేదని ఇళ్ల నుండి చెత్త తరలించడం జీవీఎంసీ ఆపేసింది. అలాగే వీధుల్లోని చెత్త డబ్బాల నుండి కూడా చాల చోట్ల చెత్త తీసుకెళ్లడం లేదు. వీటి వల్ల అపరిశుభ్రత పెరిగి దోమలు పెరుగుతున్నాయి. దోమల వల్ల మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. కాబట్టి, చెత్త పన్ను చెల్లించినా, చెల్లించక పోయినా చెత్త తరలింపు అపరాదని, వెంటనే జరిపించాలని, వీధులను శుభ్రం చేయించాలని జీవీఎంసీని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది.
- ★ అపార్టుమెంట్లు, కాలనీలు వార్డ్వా-నివాస్ సభ్యత్వాన్ని తీసుకోవాలని అందరికి విజ్ఞప్తి చేస్తున్నాము. మహాసభ క్రింది సభ్యులతో నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంది.




'గత రెండేళ్లుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాము. కానీ నిర్మాణం పెంచుకోలేదు. సంఘం బలంగా ఉంటేనే మన పోరాటాలు విజయవంతం అవుతాయి. కాబట్టి, రానున్న రెండు

**New Team** : మహాసభ నిర్ణయాలను అమలు చెయ్యడానికి కృషి చేస్తాము. అందరూ సహకరించాలని విజ్ఞప్తి. మీ అందరి సహకారంతో వార్వా-నివాస్ మరింత ఉత్సాహంగా పని చేస్తామని, సమస్యల పట్ల అందరిని కలుపుకుంటూ పోరాడుతామని కార్య వర్గం తరపున హామీ ఇస్తున్నాము.

## వార్వా : సెంటర్ టీమ్

గౌరవాధ్యక్షులు : Ch.L.N. శాస్త్రి
అధ్యక్షులు : N. ప్రకాష్ రావు
ఉపాధ్యక్షులు : T.కామేశ్వర రావు, G. విజయ్ కుమార్
ప్రధాన కార్యదర్శి : B.B. గణేష్
సంయుక్త కార్యదర్శి : K.V.రమణ మూర్తి
కోశాధికారి : G.V. రమణ

## జోన్‌ల ప్రాతినిధ్యం ఉపాధ్యక్షులు

V.V.ప్రభాకర్ రావు (అక్కయ్యపాలెం) J.P.శర్మ (మద్దిలపాలెం), P.జయబాబు (పెందుర్తి), శ్రీమతి M.అన్నపూర్ణ (గోపాలపట్నం), Ch.గోవింద రావు (మధురవాడ), కూన సత్యనారాయణ (కంచరపాలెం), G.సూరిబాబు (స్టీల్)

## సంయుక్త కార్యదర్శులు

చిన్నం నాయుడు (గాజువాక), శ్రీమతి కే సత్యవతి(మద్దిలపాలెం) S.V.అప్పారావు (పెందుర్తి), రఘు రామారావు (మధురవాడ) P.సురేష్ బాబు (మధురవాడ), కే.సత్యనారాయణ (కంచరపాలెం) నరసింహ నాయక్ (స్టీల్), తులసి రామ్ (ఆరిలోవ)

## నివాస్ : సెంటర్ టీమ్

గౌరవాధ్యక్షులు : P.లచ్చి రాజు
అధ్యక్షులు : బి.గురప్ప
ప్రధాన కార్యదర్శి : పిట్టా నారాయణ మూర్తి,
ఉపాధ్యక్షులు : R. బాబూరావు
సంయుక్త కార్యదర్శి : G.నాయుడు బాబు
కోశాధికారి : R.గణేష్ కుమార్

## జోన్‌ల ప్రాతినిధ్యం ఉపాధ్యక్షులు

B.సత్యనారాయణ (అక్కయ్యపాలెం) K.కిరీటం (గాజువాక), M.శంకర్ రావు (పెందుర్తి)

## సంయుక్త కార్యదర్శులు